ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై సర్కారు వివక్ష

- కాంగ్రెస్సేతర నియోజకవర్గాలకు నిధులివ్వరా?
- కుట్రతో ప్రజాభివృద్ధిని విస్మరించటం దుర్మార్గం
- మంజూరైన పనులకు నిధులాపాడ్డు
- ఎస్డీఎఫ్ నిధులను సమంగా విడుదల చేయాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్

పంచాయతీరాజ్, మున్సిపల్, రోడ్లు, భవనాలు, నీటిపారుదల శాఖల పరిధిలో అభివృద్ధి పనులు నిలిచిపోయి మౌలిక సదుపాయాల కల్పనకు ఆటంకం కలుగుతున్నది. ఎంతో మంది ఉపాధి కోల్పోతున్నరు. 9 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి నిరోధక ఎజెండాతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్నది. -హరీశ్

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంపై కక్షతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలకు పాల్పడటం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అభివృద్ధి కాంక్షను వదిలేసి, రాజకీయ కక్షతో ముందుకెళ్లడం సీఎం రేవంత్‌రెడ్డి దివాలాకోరు రాజకీయాలకు పరాకాష్ట అని ఆగ్రహం వ్యక్తంచేశారు. 33 జిల్లాల్లో రూ.10 వేల కోట్ల విలువచేసే 34,511 స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ (ఎస్డీఎఫ్) పనులను రద్దు చేయడమే ఇందుకు నిదర్శనమని ఉదహరించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో సర్కార్ తీరును తూర్చారబట్టారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా మంజూరైన అనేక పనులను ప్రభుత్వం నిలిపివేసిందని, ఇప్పటికే ప్రారంభమైన అనేక పనులను తదుపరి ఉత్తర్వులు వచ్చేదాకా కొనసాగించొద్దని మధ్యంతరంగా నిలిపివేస్తూ ఆదేశాలిచ్చిందని, దాదాపు పూర్తి కావస్తున్న ప్రాజెక్టులకు సైతం బిల్లుల చెల్లింపులు ఆపేసిందని విమర్శించారు. గ్రామంలో పంచాయతీరాజ్, మున్సిపల్, రోడ్లు, భవనాలు, నీటిపారుదల తదితర శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు ఆటంకం ఏర్పడిందని, ఎంతో మంది ఉపాధి కూడా కోల్పోతున్నారని వివరించారు. 9 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి నిరోధక ఎజెండాతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్నదని మండిపడ్డారు.

> *గత ప్రభుత్వ ఆనవాళ్లు లేకుండా చేస్తానని కంకణం కట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డి, తన అనాలోచిత చర్యలతో తన ఆనవాళ్లనే ప్రజల్లో లేకుండా చేసుకుంటున్నరు -హరీశ్*

కొత్త పనులు చేపట్టే శక్తిసామర్థ్యాలు లేవు

ఈ ప్రభుత్వానికి కొత్త పనులు చేపట్టే శక్తిసామర్థ్యాలు లేవని తేలిపోయిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మంజూరైన పనులను పూర్తిచేసే కనీస నైతిక బాధ్యత కూడా ఈ సర్కారుకు లేదని తాజా పనుల రద్దుతో మరింత స్పష్టమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన ప్రజలకు శాపంగా మారిందని, సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి నిరోధకుడిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గాలకు కేటాయించిన ఎస్డీఎఫ్ నిధులను కాంగ్రెస్ రాగానే రద్దు చేసిందని, ఆ నిధుల నుంచే మార్చిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు మాత్రమే రూ.10 కోట్ల చొప్పున మంజూరు చేసి తన కురచ బుద్ధిని, పక్షపాత వైఖరిని చాటుకున్నదని దుయ్యబట్టారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలపై కక్షతో రూపాయి కూడా కేటాయించకపోగా ఉన్న పపనులకు సైతం నిధులు ఆపేసి రేవంత్ సర్కార్ దుర్మార్గానికి పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రద్దు చేసిన ఎస్డీఎఫ్ పనులకు సంబంధించి సీఎం ఒక సమీక్ష కూడా పెట్టలేదని, కలెక్టర్లు, అధికారులు సైతం ఎలాంటి సమీక్ష చేయలేదని, వివిధ దశల్లో ఉన్న పనులపై ప్రభుత్వానికి నివేదికను కూడా ఇవ్వలేదని తెలిపారు. గత ప్రభుత్వ ఆనవాళ్లు లేకుండా చేస్తానని కంకణం కట్టుకున్న సీఎం, తన అనాలోచిత చర్యలతో తన ఆనవాళ్లనే ప్రజల్లో లేకుండా చేసుకుంటున్నారని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్వార్థ పూరిత రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులను తక్షణమే పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ వైఫల్యంతోనే ఏపీకి రాష్ట్ర నిధులు

- తెలంగాణ ప్రయోజనాలు పట్టని కాంగ్రెస్
- 2,500 కోట్ల తెలంగాణ డబ్బు ఆంధ్రకు జమ
- దీనిపై బీజేపీ ఎందుకు స్పందించడం లేదు?
- బీఆర్ఎస్ నేత కార్తీక్‌రెడ్డి విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల తెలంగాణ ప్రభుత్వ కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి రూ.2500 కోట్లను ఏపీకి కేంద్రం బదలాయించిందని బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడుతూ కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల అంశంలో తెలంగాణకు అన్యాయం జరుగుతున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి తెలిసే జరిగిందో? లేదో?నని, ఏపీకి నిధులు పోవడం ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. పదేండ్లు కేసీఆర్‌పై ఏపీ ఒత్తిడి తెచ్చినా వారికి నిధులివ్వలేదని, చంద్రబాబుతో రేవంత్‌రెడ్డికి ఉన్న సంబంధాలతోనే ఈ నిధులు ఏపీకి వెళ్లాయని తెలిపారు. రాజకీయ పార్టీలు స్పందించకముందే తెలంగాణ మీడియా స్పందించాల్సి ఉన్నా ఇంతవరకు స్పందించలేదని, రాష్ట్రానికి అన్యాయం జరిగితే మీడియా సంస్థలు కూడా ప్రశ్నించాలని సూచించారు. గతంలో తెలంగాణ నుంచి పొరపాటున ఏపీకి బదిలీ అయిన రూ.450 కోట్లను తిరిగి తెలంగాణకు రప్పించే శక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్ కలయిక కేవలం కేసీఆర్‌ను రాజకీయంగా దెబ్బకొట్టేందుకేనని, రాష్ట్రానికి నిధులు తేవడంలో బీజేపీతో కాంగ్రెస్‌కు దోస్తీ ఉండదని ఎద్దేవాచేశారు. కేసీఆర్‌పై కోపాన్ని బీజేపీ నేతలు తెలంగాణపై చూపిస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు బీజేపీ బీ టీంగా పనిచేస్తున్నదని విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఏపీకి బడ్జెట్‌లో రూ.50 వేల కోట్లకు పైగా ఇచ్చి, తెలంగాణకు పైసా కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. హైడ్రా కూల్చివేతలు కేవలం గ్లాడియేటర్ మూవీ లాంటి స్క్రిప్ట్ మాత్రమేనని దుయ్యబట్టారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే హైడ్రాను ముందట వేసుకున్నారని, దానితో రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదని, ఓఆర్ఆర్ లోపలి పరిధి చెరువుల్లో కొన్నేండ్లుగా ఇండ్లు కట్టుకున్నవారు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పుడు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్లియర్ చేస్తున్నదని, వీటిలో అనేకం బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని, వారంతా ఎల్ఆర్ఎస్ కడుతున్నారని, ఆ ఇండ్లను కూడా కూలుస్తారా? అని నిలదీశారు.

ఎస్సీ, ఎస్టీల దగ్గర ఇట్లనే వాసనొస్తది

- ఉపాధ్యాయులు ఇలానే కించపర్చుతున్నరు
- ఆందోళనకు దిగిన కస్తూర్బా గాంధీ విద్యార్థులు

హైదరాబాద్ (శంషాబాద్ రూరల్), ఆగస్టు 30: ఎస్సీ, ఎస్టీల దగ్గర ఇలాగే వాసనొస్తదని ఉపాధ్యాయులు అన్నట్టు విద్యార్థులు చెప్పారు. తమ కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యానిస్తున్నారని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని కస్తూర్బాగాంధీ హాస్టల్ విద్యార్థులు శుక్రవారం నడిరోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ 'పురుగుల అన్నం పెడుతున్నరు. ఇదేమిటని ప్రశ్నిస్తే కొడుతున్నరు. మంచి నీళ్లు కావాలని అడిగితే మీకు ఇవే ఎక్కువ అంటున్నరు. ఉపాధ్యాయులు మాత్రం మంచి కూరలు వండుకొని తింటున్నరు. మేము అడిగితే ఇంటి నుంచి తెచ్చుకోమంటున్నరు. దుస్తులు ఒక జత మాత్రమే ఇచ్చారు. ఇంకో జత అడిగితే ఇదే ఎక్కువ అంటున్నరు. ఇచ్చిన జతనే రోజు ఉతుక్కోవాలని లేకుంటే వాసనొస్తుందని అంటున్నరు. అయినా ఎస్సీ, ఎస్టీల దగ్గర ఇట్లనే వాసనొస్తదని కించపర్చుతున్నరు' అని పేర్కొన్నారు. హాస్టల్‌లో దాదాపు 370 మంది విద్యార్థులు ఉన్నారని, వంట కోసం వచ్చే సరుకులను ఉపాధ్యాయులు పంచుకుటున్నారని విద్యార్థులు ఆరోపించారు. తమ సమస్యలను ప్రభుత్వం ఇప్పటికైనా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళన గురించి తెలుసుకున్న శంషాబాద్ రూరల్ సీఐ అక్కడికి చేరుకున్నారు. అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. సమస్యలపై స్పందించిన రంగారెడ్డి డీఈవో సుశీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయం చేస్తానని, సమస్యలన్నీ పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కాగా, శుక్రవారం హాస్టల్‌కు ఓ ఆటో వచ్చినప్పుడు గేటు తెరువడంతో విద్యార్థులు బయటికి వచ్చి రోడ్డుపై ఆందోళన చేయడం వారి దీనస్థితిని తెలియజేస్తున్నది. ఒకవేళ గేటు తెరువకపోతే వారి సమస్యలు ఇంకా బయటికి వచ్చేవి కావు.

ఎక్కడివారు అక్కడే..

- కోర్టు కేసుల గురుకుల టీచర్లకు ఉపశమనం

హైదరాబాద్, ఆగస్టు30 (నమస్తే తెలంగాణ): కోర్టు కేసుల్లో ఉన్న టీచర్లు, ఉద్యోగులను వారివారి స్థానాల్లోనే యథావిధిగా కొనసాగించాలని ప్రిన్సిపాల్స్‌కు ఎస్సీ గురుకుల సొసైటీ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రిలీవ్ చేసిన వారిని తిరిగి చేర్చుకోవాలని స్పష్టంచేశారు. 317 జీవో టీచర్లు, మెరిట్ ఆధారంగా డిస్‌లొకేట్ అయిన, అదేవిధంగా సీనియార్టీ జాబితాల్లోని తప్పులతో జోన్లు మారిన ఎస్సీ గురుకుల సొసైటీ ఉపాధ్యాయులు పలువురు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సొసైటీ ఉత్తర్వులపై సదరు టీచర్లు హర్షం వ్యక్తం చేశారు.

ఎస్సీ గురుకులంలో ఏడుగురి రెగ్యులరైజేషన్

- సొసైటీ సెక్రటరీ వర్షిణి ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, ఆగస్టు30 (నమస్తే తెలంగాణ): ఏండ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఏడుగురి ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్ సమస్యకు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ అలుగు వర్షిణి ముగింపు పలికారు. సదరు ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయడమేగాక, ప్రొబేషనరీ పిరియడ్‌ను సైతం డిక్లేర్ చేస్తూ, అన్ని సంవత్సరాలకు ఇంక్రిమెంట్లను మంజూరు చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సొసైటీలో 1995నుంచి పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్లను 2007లో రెగ్యులరైజ్ చేశారు. కానీ ఏడుగురు ఉద్యోగులు ఇంద్రారెడ్డి, శ్రీను, రాగిణి, వసంతకుమారి, అసియా తన్వీన్, ప్రమీలా, శశిరేఖ ప్రత్యేక పరిస్థితుల వల్ల ఆలస్యంగా విద్యార్హతలు సాధించడంతో రెగ్యులరైజ్ కాలేకపోయారు. సదరు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోర్టు సైతం మార్గదర్శకాలు జారీ చేసింది. అయినప్పటికీ ఏళ్లుగా ఈ సమస్య పెండింగ్‌లోనే ఉండిపోయింది. తాజాగా సెక్రటరీ వర్షిణి ఆ సమస్యకు ముగింపు పలికారు. ఉత్తర్వులపై టిగారియా అధ్యక్షుడు మామిడి నారాయణ, జనరల్ సెక్రటరీ డాక్టర్ మధుసూదన్, గణేష్, గురుకుల విద్యా జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సెక్రటరీ వర్షిణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పాలమాకుల గురుకులంపై సీఎం స్పందించాలి

- తరగతి గదిలో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డెక్కారు
- వారి ఆవేదనను మానవత్వంతో అర్థం చేసుకోండి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆందోళన
- అర్ధాకలితో చిన్నారులు అలమటిస్తున్నారని ఆవేదన

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రావాలి.. మా సమస్యలు తీర్చాలి.. అంటూ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల కస్తూరిబా గురుకుల విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. నడి రోడ్డెక్కి నినదించిన వారి ఆవేదనను మానవత్వంతో అర్థం చేసుకోండి.. విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి వద్దే ఉన్నది.. గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలి.. అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. పరిపాలన మీద దృష్టి సారించి, ప్రజల సమస్యలను పట్టించుకోవాలని హితవు పలికారు. తరగతి గదిలో చదువుకోవాల్సిన విద్యార్థులు, నడిరోడ్డుపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారని శుక్రవారం ఎక్స్ వేదికగా ఆందోళన వ్యక్తంచేశారు. గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. గురుకులాల అధ్వాన పరిస్థితుల గురించి ప్రతిపక్షంగా తాము ఎన్నిసార్లు చెప్పినా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి చీమకుట్టినట్టయినా ఉండటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సారొస్తారా.. అని ఎదురుచూస్తున్న విద్యార్థులకు తీవ్ర నిరాశే మిగులుతుందని శుక్రవారం మీడియాలో వచ్చిన కథనాన్ని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు లేక, విద్యా వలంటీర్లను నియమించక ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయని, తరగతి గదుల్లో కూర్చొని పాఠాలు నేర్చుకోవాల్సిన పిల్లలు, బడికి దూరమవుతున్నారని తెలిపారు. విద్యాశాఖను కూడా నిర్వహిస్తున్న సీఎంకు ఇవేవీ పట్టడం లేదని విమర్శించారు.

భోజనానికి 37 రూపాయలేనా?

- గురుకులాల డైట్ చార్జీలను వెంటనే పెంచాలి
- సీఎంకు గురుకులాలపై కనీస అవగాహన లేదు
- కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలి
- విద్యార్థులు, యువత, రైతులకు అన్యాయం
- ప్రజాపాలన కాదు.. ప్రతీకారపాలన : ఆర్ఎస్పీ

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ) : గురుకులాలకు ఇప్పటికీ యూనిఫాంలు, రగ్గులు, షూలు, స్పోర్ట్స్ డ్రెస్సులు అందలేదని, జైల్లో ఒక్కో ఖైదీ ఆహారానికి రోజుకు రూ.83 చెల్లిస్తుంటే, గురుకుల విద్యార్థికి మాత్రం రోజుకు రూ.37 మాత్రమే చెల్లిస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా గురుకులాలకు వెంటనే డైట్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేత అభిలాషరావుతో కలిసి తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తొమ్మిది నెలలుగా విద్యాశాఖకు మంత్రి లేడని, ఆ శాఖ సీఎం వద్దే ఉన్నా ఎప్పుడైనా సమీక్ష చేశారా? అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.5,900 కోట్లు ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు కట్టకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు మెమోలు ఇవ్వడం లేదని, రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సంవత్సరంతో కలిపితే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8350 కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. రూ.5 లక్షలతో 'విద్యార్థి భరోసా' అమలు చేస్తామని చెప్పారనీ, ఇప్పటికీ అతీగతీ లేదని దుయ్యబట్టారు. పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన వారికి పాఠశాల స్థాయిలో ఇస్తామన్న రూ.10 వేలు ఏవని? రాష్ట్రంలో నడిచేది ప్రజాపాలన కాదని, విద్యార్థులు, యువత, రైతులు, మహిళలందరిపై ప్రతీకారపాలన కొనసాగుతున్నదని విమర్శించారు. పాఠశాలల్లో అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజనాన్ని పెట్టాలనే నిర్ణయాన్ని, బ్రహ్మకుమారీస్‌తో బోధించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో ధార్మిక సంస్థల నియామకం రాజ్యాంగ వ్యతిరేకమని చెప్పారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో పనిచేస్తున్న అధ్యాపకులకు నాలుగు నెలలుగా వేతనాలు లేవని, స్పోర్ట్స్ అకాడమీలో పనిచేస్తున్న వారికీ వేతనాలు రావడంలేదని తెలిపారు. సీఎం అమెరికా టూర్ మనీ లాండరింగ్‌లా ఉన్నదని ఆరోపించారు. లండన్‌కుపోతే థేమ్స్ నది ఒక్కటే కాకుండా అక్కడ ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాలయాలున్నాయని, వాటిని ఎందుకు సందర్శించలేదని ప్రశ్నించారు.

- **కవిత పరువుకు భంగం కలిగేలా పోస్టులా?**



ఎమ్మెల్సీ కవిత పరువుకు భంగం కలిగేలా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారిక సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగబాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సైబర్ క్రైం డీసీపీకి ఫిర్యాదు చేశారు. ఈ పోస్టులకు టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ చైర్మన్ సామ రాంమోహన్‌రెడ్డిదే బాధ్యత అని, ఆయనపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-360 001.
e-mail: bgnr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/525

BGRR/PvtSale/2024-25 NOTICE FOR PRIVATE SALE OF GOLD 30/08/2024

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-09-2024 as shown below:

Br.Hyderabad: Ground Floor, Opp. Surabhi Complex, Bank Street, Sultan Bazar, Hyderabad-500001, Ph: 040-23205381:- 11246400027443, 11246400032229, 11246400032575, 11246400032602, 11246400043473, 11246400033946, 11246400035180, 11246400033136, 11246400031312, 11246400033581, 11246400032310, 11246400032070, 11246400033953, 11246400030496, 11246400020612, 11246400014706, 11246400033821, 11246400031759, 11246400034043, 11246400033979, 11246400027237, 11246400027150, 11246400022201, 11246400031530, 11246400032153, 11246400031175, 11246400027468, 11246400032211, 11246400029667, 11246400074838, 11246400034571, 11246400032737, 11246400034183, 11246400037047, 11246400029944, 11246400078904, 11246400035099, 11246400032245, 11246400035156, 11246400032062, 11246400248/9, 11246400032567, 11246400032112, 11246400033516, 11246400032013, 11246400032492, 11246400026312, 11246400032583, 11246400032138, 11246400033649, 11246400032096, 11246400032518, 11246400029043, 11246400033524, 11246400032146, 11246400033722, 11246400032252, 11246400033870, 11246400033151, 11246400032559, 11246400032294, 11246400033862, 11246400032591, 11246400035081.

Br. Hyderabad/Malakpet : Ground Floor, DNO.16-11-20/6/6/1/1, Opp T V Tower, Gafoor Bagh, Hyderabad - 500036, Ph no. 24540000 :- 18266400015324, 18266400014160, 18266100118493.

Br. Hyderabad/Vanasthalipuram: Plot No.4, Vanasthali Hills, Near Panama Godown, Bhashyam School, Vanasthalipuram- 500 070, Ph no. 9160414430 :- 19436500009753, 19436500010041.

Br. Hyderabad/Alkapur Township: Sri Sai Meadows, 7-16/1/2/11 C, Plot C1 & C2, Road No.8, Alkapur Township, Puppalaguda, Manikonda Muncipality, Hyderabad, Telangana - 500 089 :- 23256700003073, 23256700003230, 23256100006277, 23256700003112, 23256700003317, 23256100004139, 23256700003255, 23256400002557, 23256700003248, 23256400004397.

Br. Khammam: H.No:16-13-295, Ground Floor, Opposite Rest-INN Hotel, Bypass Road, Khammam, Telangana- 507 002, Ph No. 08742228800 :- 23036400050073, 23036400040504, 23036400040801, 23036400046584, 23036400045990, 23036400045412, 23036400041015, 23036400051337, 23036400041213, 23036400041395, 23036400049299, 23036400041429, 23036400035215, 23036400037633, 23036400035646, 23036400041486, 16726400039657, 23036400048168, 23036400045347, 23036400041809, 23036400051766, 23036400051808, 23036400041940, 23036400053507, 23036400052228, 23036400041932, 23036400050208, 23036100052772, 23036100055106, 23036100052368, 23036100055866, 23036100011885, 23036100019737, 23036100041973, 23036100041332, 23036100017152, 23036400049729, 23036400051303, 23036400047088, 23036400047640, 23036400047657, 23036400048721, 23036400049943, 23036400048473, 23036400048549, 23036400048556, 23036400051220.

Br. Karim Nagar: H.No:8-6-51, Kothirampur Chorasta, X- Road, Opp. NEXA Showroom, Hyderabad Road, Karimnagar- 505 001 :- 23086100011278, 23086100011314, 23086100012755, 23086100015436, 23086100011401, 23086100012185, 23086100007821, 23086100008019, 23086100013597, 23086100016376, 23086100014835, 23086100014086, 23086100015889, 23086100016384, 23086100014843, 23086100014958.

Br. ECIL cross Roads: Maark Arcade, Mahesh Nagar, ECIL Cross Road, Kapra, Medchal Malkajgiri- 500 062, Ph no.040-27121527 :- 16026400053812, 16026400060601, 16026500010316, 16026400063670, 16026300016885, 16026300030878, 16026500009433, 16026300016919, 16026400061625, 16026400061674, 16026300033047, 16026300015572, 16026500010035, 16026300033120, 16026300032759, 16026500010175, 16026400064082, 16026400054984, 16026400062852, 16026400070204, 16026400065840/, 16026400065750, 16026400064669, 16026400071046, 16026400062967, 16026400063779, 16026400061781, 16026400063217, 16026500009672, 16026400071145, 16026400071814, 16026400063571, 16026500009870, 16026400063647, 16026400063829, 16026400051869, 16026400063639, 16026400068380, 16026400062870, 16026400067697, 16026400071459, 16026400061150, 16026400066053, 16026400066483, 16026400061419, 16026400066046, 16026500010126, 16026400061401, 16026500010274, 16026400068240, 16026400054315, 16026500010936, 16026400068265, 16026400057045, 16026500010878, 16026400068273, 16026400064306, 16026500010928, 16026400068257, 16026500010209, 16026400061435, 16026400055288, 16026400063399, 16026400065501, 16026400067671, 16026400073091, 16026400061389, 16026400050933, 16026400072077, 16026400061377, 16026400055312, 16026400055395, 16026400072218, 16026400055301, 16026400056849, 16026400072176, 16026400073232, 16026400071798, 16026400072200.

Br. Malkajgiri: H.No.1/29/1/2/1A, 6, Sanjay Nagar Colony, Malkajgiri, Medchal Malkajgiri, Hyderabad-500047, Ph: 040-27050638:- 16676400034285, 16676400042890, 16676400042908, 16676400043146, 16676400043179, 16676400043237, 16676400043328, 16676400051206, 16676400057481, 16676400048137, 16676400043773, 16676400043781, 16676400051800, 16676400052014, 16676400052022, 16676400052188, 16676400052006, 16676400044557, 16676400044615.

Br. Secunderabad: Shop No. 7, Ground Floor, Legend Crystal Building, Penderghast Road, Near Paradise Circle, Secunderabad, Hyderabad - 500 003, Ph. 040-27890256 :- 13956400017917, 13956400023032, 13956400016895, 13956400019319, 13956400024384, 13956400016794, 13956400019327, 13956400024392, 13956400018634, 13956400019400, 13956400024434, 13956400018642, 13956400020572, 13956400024442, 13956400018659, 13956400021786, 13956400024509, 13956400019301, 13956400022412, 13956400024780, 13956400019723, 13956400023196, 13956400025712, 13956400019889, 13956400023535, 13956100025811, 13956500006315, 13956100023600, 13956100015770, 13956500006130, 13956100023758, 13956100015788, 13956500006163, 13956100023790, 13956400016133, 13956500006778.

Br. Serilingampally: Vijaya Hospital Building, Madeenaguda, Serilingampally, Rangareddy- 500 049, Ph no.0 40-23044355 :- 16886500020569, 16886400075150, 16886400087759, 16886500020635, 16886500023308, 16886400091769, 16886400059204, 16886500020973, 16886400084758, 16886500020718, 16886400085811, 16886400065938, 16886400064913, 16886400077602, 16886400075739, 16886400064889, 16886500021088, 16886400096933, 16886400075580, 16886400086322, 16886400096883, 16886400074773, 16886500020108, 16886400097758, 16886400069161, 16886400094409, 16886400097790, 16886400085522, 16886400040279, 16886400085847, 16886400082594.

Br. Uppal Kalan: Main Road, Uppal, Hyderabad, Medchal Malkajgiri, Telangana- 500 039, Ph no.040-27203599 :- 15836400030425, 15836100307578, 15836400040465, 15836100297506, 15836100305986, 15836100308582, 15836100307628, 15836400037909, 15836400044269, 15836400039939, 15836400045761, 15836400039221, 15836400038199, 15836400043645, 15836400044353, 15836400039239, 15836400035096, 15836100168779, 15836400044528, 15836400039247, 15836400032630, 15836400039445, 15836400046796, 15836400039254, 15836400039056, 15836400035187, 15836400047034, 15836400041094, 15836400043215, 15836400038454, 15836400040468, 15836400041953, 15836400035120, 15836400038553, 15836400041581, 15836400040096, 15836400043355, 15836400043876, 15836400047087, 15836400043884, 15836400043348, 15836500010049, 15836500009678, 15836400042290, 15836400043421, 15836400043926, 15836400043975, 15836400010492, 15836400011227, 15836400013931, 15836400012522, 15836400013587, 15836400013975, 15836100036607, 15836400036615, 15836400036623, 15836400036673.

Br. Hyderabad/Madhapur: Arunodaya Colony, Near Image Gardens, Madhapur P O, Rangareddy- 500 081, Ph no.0 40-23115250:- 15556400022731, 15556400030767, 15556500005347, 15556100280894, 15556100281579, 15556400034454, 15556400016501, 15556400023069, 15556400027839, 15556100282247, 15556400028050, 15556400028092, 15556400032474, 15556400023683, 15556100281181, 15556400023283, 15556400027292, 15556400027904, 15556400028258, 15556400029512, 15556100280464, 15556400028316, 15556400028324.

Br. Kukatpally: Ground Floor , G V Arcade, 269 MIG, Road No 3, 50 Ft Road, KPHB Colony, Kukatpally, Ranga Reddy District-500072, Ph no. 040-23053075:- 15696400029347, 15696400029359, 15696400029557, 15696400029136, 15696100619939, 15696100622545, 15696700009341, 15696700009630, 15696700010869, 15696400030652, 15696700009176, 15696700009176, 15696400031884, 15696100619707, 15696100622040, 15696100622172, 15696600001596, 15696400025738, 15696500006620, 15696500006729.

Br. Ramachandrapuram: D.No. 25-35/1/G,Plot No 14 &15 ,NH-9, Opp. Mandal Office, Ramachandra Reddy Nagar, Ramachandrapuram, Hyderabad, Sanga Reddy District,Telangana, Medak, Telangana-502 032, Ph no. 08455281145 :- 16056400076067, 16056400085506, 16056400084459, 16056400086132, 16056400058115, 16056400087775, 16056400087882, 16056400087494, 16056400087841, 16056400086769, 16056400087965, 16056400087650, 16056400088179.

Br. Mahabubnagar : H No.10-5-87/2A, Plot No, 4 & 13, Srinivas Colony, Yenugonda Street, Mahabubnagar, Telangana - 509 001:- 23986400000595, 23986400000637, 23986100001635, 23986100001175, 23986100001241, 23986100001308.

Br. Suryapet : SRK Estate, Bypass Road, Near Sri Chaitanya School, Vidyanagar, Suryapet, Telangana-508 213, Ph No. 08684223340:- 23636400013852, 23636400017624, 23636400018242, 23636400012989, 23636400017952.

**Br. Hyderabad /